వైభవంగా సుదర్శన నారసింహ హోమం


యాదగిరి గుట్ట దేవస్థానంలో సుదర్శన నారసింహ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, అక్టోబర్16 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హోమం బుధవారం వైభవంగా జరిగింది. ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ ఘనంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను ద్వివమనోహరంగా అలంకరించి గజవాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకుపైగా నిత్యతిరు కల్యాణ తంతును జరిపారు. తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామివారికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. స్వామివారిని గరుఢవాహనంపై, అమ్మవారిని తిరుచ్చి వాహనంపై వేంచేపు చేసి వెండిమొక్కు జోడు సేవను ఊరేగించారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 8 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలుపుకొని స్వామివారి ఖజానకు రూ. 12,03,757 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశికధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

విమానగోపురం స్వర్ణతాపడానికి దాతలు ముందుకు రావాలి : ఈఓ

ఈఓకు చెక్కును అందజేస్తున్న దాత లింగారెడ్డి రామకృష్ణారెడ్డి

యాదగిరిగుట్ట, అక్టోబర్16 : వచ్చే ఫిబ్రవరి మాసంలోగా స్వామి వారి విమానగోపురం స్వర్ణతాపడం పనులు చేస్తామని, విరాళాలిచ్చేందుకు దాతలు ముందుకు రావాలని ఈఓ భాస్కర్‌రావు కోరారు. హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీకి చెందిన దాత లింగారెడ్డి రామకృష్ణారెడ్డి బుధవారం విమానగోపురం స్వర్ణతాపడానికి రూ. 2,00,116 చెక్కును ఈఓ భాస్కర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ దసరా పండుగ రోజున చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్వర్ణతాపడం పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ఇప్పటికే 12 కిలోల బంగారం సంస్థకు అందజేశామన్నారు. నవంబర్ మాసం మరింత బంగారం అందజేయనున్నట్లు తెలిపారు. వచ్చే వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1 ప్రారంభం కానున్నాయని, అప్పటిలోగా స్వామివారి విమానగోపురం స్వర్ణతాపడం పనులను పూర్తి చేశామనిచేశామని స్పష్టం చేశారు.

మంచి ఆహారంతోనే ఆరోగ్యం

● జిల్లా ఉప ఆరోగ్య శాఖాధికారి శిల్పిని

మాట్లాడుతున్న శిల్పిని

బొమ్మల రామారం, అక్టోబర్16 : మంచి ఆహారం తీసుకోవడం ద్వారానే మెరుగైన ఆరోగ్యం కల్గుతుందని జిల్లా ఉప ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శిల్పిని అన్నారు. మండల కేంద్రలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి శోభ అధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఆరోగ్య ఆహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శిల్పిని మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి ఆధారంగా ఆహారంలో తగు మార్పులు చేయాలని అన్నారు. సహజ ఆహారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, పండ్లు, ఆకుకూరలు ప్రతినిత్యం తీసుకోవాలని తెలిపారు. డాక్టర్ హర్ష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు వేయించాలి

వలిగొండ, అక్టోబర్16 : పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి రాంమోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని టేకులసోమారం, అరూరు, సుంకిశాల, వేములకొండ గ్రామాల్లో బుధవారం పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నవంబర్ 14 వరకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది అంజాద్, బాలకృష్ణ, ప్రవీణ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

భూదాన్‌పోచంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న తడక వెంకటేశ్వర్లు తదితరులు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని జిల్లా నాయకుడు తడక వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణ కేంద్రంలో టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో రూ.1.20 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా రాణించాలన్నారు. టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరుగుదొడ్లను నిర్మించడం పట్ల తడక రమేశ్‌ను అభినందించారు. కార్యక్రమంలో పద్మశాలీ మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి, ఉపాధ్యాయుడు సిరికొండ నరసింహ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్, టీఆర్ ఫౌండేషన్ యువసేన అధ్యక్షుడు వలందాస్ ప్రవీణ్‌కుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, నాయకులు బోగ విష్ణు, రాపోలు శ్రీనివాస్, గుండు ఉప్పలయ్య, కుడికాల బాలనరసింహ, తాటి నరసింహ, డైరెక్టర్ కొండమడుగు ఎల్ల స్వామి, కట్కూరి పాండురంగం, ఏజాస్, తడక వెంకటేశ్, పాలాది యాదగిరి, వలందాస్ నవీన్‌కుమార్, తంగళ్ల మల్లేశ్ పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ

భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 16 : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన సీపీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు వరి ధాన్యాన్ని తీసుకొచ్చి మార్కెట్ యార్డులో పోశారని, వర్షాలు వస్తుండడంతో రైతులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి మాత్రమే 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రకటించడం సరైంది కాదని, జిల్లాలో ఎక్కువగా దొడ్డు ధాన్యమే పండించారని తెలిపారు. సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు పాల్గొన్నారు.

18న సీపీఎం మండల సభ

బొమ్మలరామారం : ఈ నెల 18న సీపీఎం 7వ మండల మహా సభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం కిష్టయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో కార్మికులు, కర్షకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సల్లూరి కుమార్, లక్ష్మయ్య, పున్నమ్మ, ఎల్లయ్య పాల్గొన్నారు.

19న ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు(ఎం) : ఈ నెల 19న ఎంఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే సీపీఎం మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేముల భిక్షం అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, రాచమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి : సీపీఎం

వలిగొండ : అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని కోరారు. గోపరాజుపల్లిలో మంగళవారం రాత్రి నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ 11వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో పూర్తి స్థాయిలో సీసీ రోడ్లను నిర్మించాలని, రైతుల సౌకర్యం కోసం మూసీ నది వరకు సీసీ రోడ్డు నిర్మించాలన్నారు. గ్రామశాఖ కార్యదర్శి ఎనుగుల నర్సింహ, సలిగంజి రాజయ్య, గాజుల మల్లయ్య, సలిగంజి నర్సింహ, వెంకటేశం, సంజీవ, మురళీకృష్ణ, గణేశ్, గాజుల పద్మ పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

● కలెక్టర్ హనుమంతు కె. జెండగే

మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 16 : అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంబీ రికార్డు నమోదు పనులు పూర్తి చేయాలని, భూముల లే అవుట్ క్రమబద్ధీకరణలపై సమగ్రంగా వ్యవహరించాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలిసి మండల అభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పూర్తయిన పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులు వెంటనే పూర్తి చేయాలన్నారు. భూముల లే అవుట్ క్రమబద్ధీకరణ సర్వే ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. పొరపాట్లు లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ప్రణాళిక అధికారి శోభారాణి, వివిధ మండలాల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలి

ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికారులు సత్వరమే కమిటీలను పూర్తి చేసి పంపాలని కలెక్టర్ హనుమంతు జెండగే ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో కమిటీకి బాధ్యత ఉండటంతో కమిటీలను పారదర్శకంగా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక ముఖ్య ప్రణాళిక అధికారి శోభారాణి, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతిపాదిత స్థలం గేటు వద్ద నిరసన తెలుపుతున్న పద్మశాలీ సంఘం సభ్యులు

సిమెంట్ పరిశ్రమకు అనుమతులు ఇవ్వొద్దు

● రామన్నపేట మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన

రామన్నపేట, అక్టోబర్16 : రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయబోతున్న అదానీ అంబుజా సిమెంట్ పరిశ్రమకు అనుమతులు ఇవ్వద్దని పద్మశాలీ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు సంగిశెట్టి సుదర్శన్, పట్టణ అధ్యక్షుడు రచ్చ యాదగిరి కోరారు. మండలకేంద్రంలో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతిపాదిత ప్రాంతంలోని గేటు ముందు బుధవారం పద్మశాలీ సంఘం, చేనేత కార్మిక సంఘం, చేనేత వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల చేనేత పరిశ్రమకు ముప్పు పొంచి ఉందని, అందరూ సమైక్యంగా కంపెనీకి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రామన్నపేట, బోగారం, సిరిపురం, వెల్లంకి, జనంపల్లి, ఇంద్రపాలనగరం గ్రామాల్లో చేనేత వృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవారు అధికంగా ఉన్నారని తెలిపారు. నూలుకు రంగులద్ది, అల్లుచాపడం, ఆరబెట్టడం తదితర పనులన్నీ ఆరుబయటే చేస్తారని, సిమెంట్ దుమ్ము గాలిలో లేచి వాటిపై పడితే వస్త్ర నాణ్యత లోపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్యాలు దెబ్బతిని కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితి దాపురిస్తుందని వాపోయారు. ఈ నెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో ముక్త కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా వచ్చి తాసీల్దార్ లాల్‌బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిరిపురం మాజీ గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, పద్మశాలీ సంఘం నాయకులు జెల్ల శ్రీనివాస్, కైరంకొండ నాగభూషణం, పున్న వెంకటేశం, జెల్ల వెంకటేశం, గంజి చంద్రయ్య, అశోక్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాకలో వైద్య శిబిరం

మందుల పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి

ఆలేరు రూరల్, అక్టోబర్ 16 : గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని కొలనుపాకలో బుధవారం హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్యాంప్ ఆర్గనైజర్ ఓబుల్‌రెడ్డి, వైద్యులు భవాని, సౌమిక, వైద్య సిబ్బంది సునీత, సన్నీ పాల్గొన్నారు.

ధర్మోజిగూడెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న గ్రామస్తులు

చౌటుప్పల్ రూరల్, అక్టోబర్16 : చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో బుధవారం గ్రామస్తుల సహకారంతో నిర్మించిన మంచినీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్య దీనితో పరిష్కారం కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుటు పకీరు శ్రీనివాస్‌రెడ్డి, గుంటి స్వామిగౌడ్, పిసాటి దామోదర్‌రెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, జక్కిలి శ్రీశైలం పాల్గొన్నారు.

ఉపాధి శిక్షణ కోర్సులకు దరఖాస్తులు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 16 : మండలంలోని జలాల్‌పూర్ స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు నెలల కాల పరిమితితో కూడిన అకౌంట్ అసిస్టెంట్ (ట్యాలీ)కి బీకాం పాస్, పైతాన్‌కు డిగ్రీ పాస్, బేసిక్ కంప్యూటర్స్ (డాటా ఎంట్రీ ఆపరేటర్)కు ఇంటర్మీడియట్ పాస్, ఆటోమొబైల్ టు త్రీ వీలర్ సర్వీసింగ్‌కు పదో తరగతి పాస్ అయి ఉండాలని పేర్కొన్నారు. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు రామానంద సంస్థలో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని, వివరాలకు 9133908000, 913390 8111, 9133908222, 9948 466111 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

కాల్వపల్లి మాజీ సర్పంచ్ కుటుంబానికి మాజీ మంత్రి మోత్కుపల్లి పరామర్శ

రాజాపేట, అక్టోబర్ 16 : మండలంలోని కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి కమలమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాజీ సర్పంచ్ కుమారుడు గుంటి శ్రీను దంపతులను పరామర్శించారు. ఆయనతో పాటు నాయకులు గిరిరెడ్డి ముకుందారెడ్డి ఉన్నారు.

పలు కుటుంబాలకు ఆర్థిక సాయం

రామన్నపేట, అక్టోబర్16 : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వనం చక్రపాణి అనారోగ్యంతో మరణించాడు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఇడెం శ్రీనివాస్ బుధవారం మృతదేహంపై పూలమాల నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరమార్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా బోగారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు చక్రపాణి కుటుంబానికి పదివేల రూపాయలు అందజేశారు. నివాళులర్పించిన వారిలో కోడి పాండు నాథ్, జెల్ల యాదగిరి, గంజి రంగయ్య, పున్న వెంకటేశం, వనం కిష్టయ్య, వనం రవీందర్, వనం సిద్దేశ్వర్, పాండు రంగారెడ్డి, జెల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రానికి చెందిన ఉప్పల గాలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేశ్‌గౌడ్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి గాలయ్య, ఎడ్ల సత్తయ్య, రాసాల వెంకటేశ్, ఉప్పల అంజజేయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్

భువనగిరి పట్టణంలోని నవభారత్ డిగ్రీ, పీజీ కళాశాల ఎదుట నిరసన తెలుపుతున్న యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 16 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ భువనగిరి పట్టణంలోని డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్, నిరవధిక సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ మాట్లాడుతూ మూడు రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వందశాతం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, లేనిచో కళాశాలల బంద్ కొనసాగుతుందని డిమాండ్ చేశారు. అనంతరం ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద జరిగిన నిరవధిక సమ్మెలో భువనగిరి డిగ్రీ కళాశాలల యాజమాన్యం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం దరిపల్లి నవీన్‌కుమార్, వీరయ్య, మణిపాల్‌రెడ్డి, జహంగీర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ పట్టణంలో మహాత్మాగాంధీ విగ్రహహానికి వినతి పత్రం అందజేస్తున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు

చౌటుప్పల్‌లో

చౌటుప్పల్ : ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో బుధవారం కూడా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని కళాశాలలను మూసివేసి బంద్ పాటించారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నలంద కళాశాల చైర్మన్ బత్తుల శంకర్, మాతృశ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్‌రెడ్డి, రాములు, రాజశేఖర్ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేయాలి

ఢిల్లీలోని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న చౌటుప్పల్ ట్రిపుల్ ఆర్ బాధిత రైతులు

చౌటుప్పల్, అక్టోబర్ 16 : ట్రిపుల్ ఆర్ బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని బుధవారం చౌటుప్పల్ మండల రైతులు ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో చౌటుప్పల్ మండలంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని తెలిపారు. వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని, హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డుకు నలభై కిలోమీటర్ల దూరంలో ట్రిపుల్ఆర్‌ను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, దుబ్బాటి రాములు గౌడ్, సందగళ్ల మల్లేశం గౌడ్, జాల వెంకటేశ్ యాదవ్, చింతల సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ

మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

బీబీనగర్, అక్టోబర్ 16 : నవంబర్ 1న బీబీనగర్ మండల కేంద్రంలోని షాదీ ఖానలో నిర్వహించే సీపీఎం మండల 8వ మహాసభను సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బీబీనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మూసీ జల కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని సీపీఎం ఆధ్వర్యంలో అనేక పాదయాత్రలు, పోరాటాలు నిర్వహించామని అన్నారు. మండలంలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఎయిమ్స్‌లో అన్ని రకాల వైద్యం అందించాలని పోరాడామని తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, మిగులు భూములు పంపిణీ చేయాలని, డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వానికి విన్నవించామని చెప్పారు. సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందాడి దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, సయ్యద్ ఉమర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ పోస్టులు బీఈడీ అభ్యర్థులతో భర్తీ చేయాలి

● విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కి నగేశ్

తాసీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఈడీ అభ్యర్థులు

బీబీనగర్, అక్టోబర్ 16 : స్కూల్ అసిస్టెంట్ పోస్టులు బీఈడీ అభ్యర్థులతో భర్తీ చేయాలని బీఈడీ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కి నగేశ్ అన్నారు. డీఎస్సీ 2024 ఉద్యోగ నియామకాల్లో బీఈడీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, రాబోయే డీఎస్సీలో న్యాయం చేయాలని బీఈడీ విద్యార్థులతో కలిసి స్థానిక తాసీల్దార్ శ్రీధర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో ప్రమోషన్లు ఇవ్వడం వల్ల ఎస్ఏ పోస్టులు చాలా తగ్గిపోయాయని, బీఈడీ అభ్యర్థులకు మాత్రం ఎస్జీటీకి అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రెండు శాతం జనాభా లేని వాళ్లకు పదిశాతం ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్ తర్వాత జనరల్ కోటాలో ఈ డబ్ల్యూఎస్ వారికి అవకాశం ఇవ్వాల్సి ఉండగా, టోటల్ పోస్టుల్లో పదిశాతం ఇవ్వడం సమంజసం కాదని తెలిపారు. త్వరలో జరగబోయే గ్రూప్ 1, 2, 3 పరీక్షలతోపాటు గ్రూప్ 4 ఫలితాలను ఆపాలని, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యాక తిరిగి గ్రూప్ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ తర్వాతే నియామకాలు చేపడుతానన్న ముఖ్యమంత్రి ఏకపక్షంగా డీఎస్సీ నియామకాలు చేపట్టడంతో మాదిగ అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఎస్జీటీలో